31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శనివారం 08 నవంబర్ 2025


## వందేమాతరం దేశభక్తి స్ఫూర్తికి నిదర్శనం

◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 7 :** వందేమాతరం దేశభక్తి స్ఫూర్తికి నిదర్శనమని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.అఖండ భారతావనికి స్వాతంత్ర్య కాంక్షను కలిగించిన జాతీయ గేయం వందేమాతరానికి నేటితో 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వందేమాతరం సామూహిక గేయా ఆలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని వందేమాతర గేయాన్ని ఆలపించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ వందేమాతరం మన జాతీయ స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచిన శక్తివంతమైన గెయమన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు ఈ గేయం ద్వారా ప్రజల్లో జాతీయ స్ఫూర్తిని కలిగించారని, ప్రతి భారతీయుడు ఈ గీతం యొక్క చరిత్రను తెలుసుకొని గౌరవంతో గానం చేయాలన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ ఆలీ ఖాన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సైదులు, వేణు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వతోముఖాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

◆టీబీ, డ్రగ్స్ రహిత కరీంనగర్‌గా తీర్చిదిద్దడానికి మిషన్ మోడ్‌లో పనిచేయాలి
◆కరీంనగర్లో కవులు, కళాకారులు, విద్యావేత్తలకు కొదవలేదు
◆రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
◆జిల్లా సమగ్ర స్వరూపంతో పాటు జిల్లా విశేషాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
◆గవర్నర్‌ను ఆకట్టుకున్న పవర్ ప్రజెంటేషన్
◆కలెక్టర్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపిన గవర్నర్



**చురకడు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 7** : కరీంనగర్ జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పిలుపునిచ్చారు. కరీంనగర్ ను టీబి, మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.శుక్రవారం కరీంనగర్ జిల్లా పర్యటన పర్యటనలో భాగంగా గవర్నర్ శాతవాహన యూనివర్సిటీలో జరిగిన రెండవ స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా అధికారులు, ప్రముఖ వ్యక్తులతో లతో ముఖాముఖి నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కరీంనగర్ జిల్లా సమగ్ర స్వరూపంతో పాటు జిల్లా విశేషాలను పవర్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్ కు వివరించారు.జిల్లాలో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, జిల్లాలో నీటిపారుదల, వైద్య ఆరోగ్య, విద్య , జల్ జీవన్, ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ పథకం, సమగ్ర శిక్ష అభియాన్, భవిత కేంద్రాలు గ్రామ సడక్ యోజన, టిబి ముక్త్ భారత్, ఆయుష్మాన్ భారత్ , గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ, స్వచ్ఛభారత్, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం, గృహ నిర్మాణం మహాలక్ష్మి పథకం అమలు, ఇందిరమ్మ ఇండ్లు, ఆది కర్మయోగి అభియాన్, తదితర పథకాలపై లెక్కలతో సహా వివరించారు. జిల్లాలో 777 అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల పరిధిలో శుక్రవారం సభ నిర్వహిస్తూ మహిళలు పిల్లల పోషణ ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. మహిళా సమస్యల పరిష్కారానికి శుక్రవారం సభ ఒక వేదికగా నిలుస్తోందని తెలిపారు. దివ్యాంగుల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించేందుకు అధికారులకు ప్రభుత్వ సిబ్బందికి సైన్ లాంగ్వేజి లో శిక్షణ ఇచ్చామని తెలిపారు. దీంతో గవర్నర్ మంత్రముగ్ధులై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతినీ గవర్నర్ అభినందించారు.అనంతరం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ, టి బి వ్యాధి నివారణ కోసము ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలనీ, టిబి రాకుండా జాగ్రత్త పడాలనీ, టిబి వ్యాధి నివారణ కోసము చాల రకాల మందులు వచ్చాయన్నారు. కవులు, రచయితలు, ప్రజా ప్రతినిధులు అందరిని టీబీ నియంత్రణలో బాగస్వామ్యం చేయాలన్నారు. సబ్ కా వికాస్- సబ్ కా ప్రయాస్, టి బి నిర్మూలనలో అందరు కష్ట పడితేనే అందరు ఆరోగ్యంగా ఉంటారనీ, జిల్లాను రోల్ మాడల్ గా తీర్చిదిద్దాలని , అందరికి టిబి లక్షణాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. దీంతో త్వరగా టిబిని నిర్మూలించవచ్చాన్నారు. టి బి ముక్త్ భారత్ కోసం ప్రతి ఒక్కరు బాద్యతగా వ్యవహరించాలన్నారు. టిబి నిర్మూలనలో జిల్లాను ఆదర్శంగా నిలపాలని తెలిపారు.జిల్లాలో కవులు, కళాకారులు , రచయితలు వివిధ రంగాలలోని ప్రముఖులను టీబి ముక్త్ భారత్ లో భాగస్వాములను చేసి వారితో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి టీబిని పూర్తిగా నిర్మూలించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.కరీంనగర్ ను డ్రగ్స్ రహిత జిల్లాగా అధికారులు ప్రజలు కలిసికట్టుగా నిర్మూలించాలని పేర్కొన్నారు.ఈ రెండు అంశాలపై తో పాటు, మహిళా సాధికారతకు కృషి కృషి చేయాలన్నారు.

**మేధావులు విద్యావంతులు జ్ఞానాన్ని సమాజానికి పంచాలి..**

జిల్లాలో ఉన్న మేధావులు విద్యావంతులు ఇంటికి పరిమితం కాకుండా జ్ఞానాన్ని సమాజానికి పంచాలని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సూచించారు.ప్రపంచంలోనే అత్యధికంగా మనదేశంలోనే యువత ఉందని రాబోయే రోజుల్లో భవిష్యత్తు భావితరానిదేనని 2లో

## విద్యార్థుల మేధాశక్తి ఒక ప్రయోగశాల

◆నిరంతర అభ్యాసమే విజయానికి మార్గం
◆నైపుణ్యంతో మరింత బలం శ్రద్ధ, క్రమశిక్షణతో లక్ష్యసాధన భయం, అలసటను అధికమించండి
◆శాతవాహన యూనివర్సిటీలో రెండో స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఛాన్స్ లర్ జిష్ణు దేవ్ వర్మ



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 7 :** నిరంతర అభ్యాసంతోనే విజయం సాధ్యమవుతుందని, శ్రద్ధ, క్రమశిక్షణతో లక్ష్యాన్ని చేరుకోవాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ విద్యార్థులకు పిలుపునిచ్చారు. శాతవాహన యూనివర్సిటీ రెండవ స్నాతకోత్సవానికి తెలంగాణ గవర్నర్, ఛాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. 25 మందికి పీహెచ్డీ పట్టాలతో పాటు 2018 నుంచి 2023 వరకు ప్రతిభ కనబరిచిన 161 మంది విద్యార్థులకు బంగారు పతకాలు గవర్నర్ అందజేశారు.ఈ సందర్భంగా గవర్నర్ విష్ణదేవ్ వర్మ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ..క్రమశిక్షణ,ఆత్మవిశ్వాసం విద్యార్థులను విజయం దిశగా తీసుకెళుతుందని అన్నారు.విద్యార్థుల మేధాశక్తియే వారి ప్రయోగశాలగా అభివర్ణించారు. విద్యార్థుల ఆలోచనలు,శ్రమ, సృజనాత్మకత వారిని సమాజంలో ముందుకు తీసుకెళ్తాయని తెలిపారు. విశ్వవిద్యాలయానికి విద్యా రంగాల్లో,విద్యా ప్రమాణాలు 2లో

## యువతే దేశ భవిష్యత్తు

◆చట్టాన్ని గౌరవించే పౌరులుగా ఎదగాలి
◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 7 :** యువతే దేశ భవిష్యత్తు అని, చట్టాన్ని గౌరవించే పౌరులుగా ఎదగాలని,ర్యాగింగ్,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ అన్నారు. కొండగట్టు జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్య అనేది కేవలం ఉద్యోగం పొందడానికి మాత్రమే కాదు, మంచి వ్యక్తిత్వాన్ని నిర్మించడానికి ఉపయోగపడే ఆధ్యాత్మిక శక్తి అని, ప్రతి విద్యార్థి జీవితంలో క్రమశిక్షణ,కష్టపడి చదువుకోవడం, ముఖ్యమన్నారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు మానవీయ విలువలను అలవరచుకోవాలన్నారు. యువతే దేశ భవిష్యత్తు అని,వారు చట్టాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో సమయాన్ని వృథా చేయకుండా,దానిని నేర్చుకోవడానికి, కొత్త ఆలోచనలను అభివృద్ధి చేసుకోవడానికీ వినియో గించుకోవాలని సూచించారు.సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని,తెలియని లింకులు,ఫేక్ ఐడీలకు 2లో

## గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్



**చురకలు విలేకరి,మల్లాపూర్ నవంబర్ 7 :** మల్లాపూర్ మండలంలోని కొత్త దారాజ్ పల్లి గ్రామానికి చెందిన వాసం మాధురి ఎంఏ తెలుగులో యూనివర్సిటీ గోల్డ్ మెడల్ పథకాన్ని తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా శుక్రవారం అందుకున్నారు. వాసం మాధురి చిన్ననాటి నుంచే చదువు పట్ల అత్యంత ఆసక్తి కనబరిచెవారని, ఇష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలను అలవోకగా సాధించవచ్చని మాధురి నిరూపించారు.కాగా గోల్డ్ మెడల్ సాధించడం పట్ల గ్రామస్తులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## వందేమాతరం గీతాలాపన



**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 7 :** వందేమాతర గేయానికి 150 ఏళ్ల పూర్తయిన సందర్భంగా వివిధ కార్యక్రమాల్లో, వివిధ పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం సామూహిక వందేమాతరం గేయాలపన చేస్తూ జాతీయ జెండాకు సెల్యూట్ చేసారు. పలువురు మాట్లాడుతూ బంకిమ్ చంద్ర ఛటర్జీ 1875, నవంబరు 7న వందేమాతరం రాశారన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతర గీతం ఉద్యమకారులకు మనోబలాన్ని ఇచ్చింది. సామాన్యులనూ సమరయోధులుగా మార్చిందని అన్నారు. ఈ వందేమాతర గీతాన్ని మొదట రవీంద్రనాథ్ ఠాగూర్ పాడారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి, విశ్వ హిందూ పరిషత్,ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల, వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 26 న ఢిల్లీలో జరిగే రాజ్యాంగ హక్కుల సాధన సభ విజయవంతం చేయండి

**-మాల మహానాడు పిలుపు**

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్ నవంబర్ 7 :** ఈనెల 26న దేశ రాజధాని ఢిల్లీలో జరిగే రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా నిర్వహించే రాజ్యాంగ హక్కుల సాధన సభ విజయవంతం చేయాలని మాల మహానాడు నాయకులు తొగరు స్వామి పిలుపునిచ్చారు. హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో సభ కరపత్రాన్ని గురువారం మాల మహానాడు నాయకులు ఆవిష్కరించారు. ?అనంతరం తొగరు స్వామి మాట్లాడుతూ.. భారత పార్లమెంటుకు డా. బి.ఆర్. అంబేద్కర్ పేరు పెట్టాలని, జాతీయ స్థాయిలో మాల-మహర్ అనుబంధ కులాల సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ?శాస్త్రీయమైన లెక్కలు లేకుండా చేసిన ఎస్సీ వర్గీకరణ రోస్టర్ జీవో 99, జీవో 29 రాజ్యాంగ వ్యతిరేకమని, వీటిని తక్షణమే పునఃసమీక్షించాలని డిమాండ్ చేసారు. ?ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ?ఎస్సీ రిజర్వేషన్ల శాతాన్ని 15 శాతం నుండి 20 శాతానికి పెంచాలన్నారు. ?దళితులపై దాడులు అరికట్టి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం పకడ్బందీగా అమలు చేయాలని, ?న్యాయస్థానాల్లో, రాజ్యసభలో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ?కరెన్సీపై డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటోను ముద్రించాలన్నారు. ?ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాల సహకారాలు అందించాలని పేర్కొన్నారు. ?రాజ్యాంగ పీఠికను పాఠశాలల ప్రేయర్ లో తప్పకుండా చదివేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ?ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు జూపాక శ్రీనివాస్, సొల్లు బాబు, బత్తుల సమ్మయ్య, డాక్టర్ రమేష్, కత్తరమళ్ళ సదానందం, సొల్లు దశరథం, కోడం నరసింగం, జూపాక నరసింగం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మేధాశక్తి ఒక ప్రయోగశాల

**మొదటి పేజీ తరువాయి...** నెల కొల్పాలని తెలిపారు.శాతవాహన విశ్వ విద్యాలయానికి న్యాక్, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ దిశగా అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి అని అన్నారు. విద్యా రంగం బోర్డు, చాక్ పీస్ లకే మాత్రమే పరిమితం కావద్దు అని అన్నారు. ప్రస్తుతం విద్యా రంగం సాంకేతికతతో ముందుకు సాగుతుంది అని అన్నారు. డిజిటల్ లెర్నింగ్ భౌగోళిక అవరోధాల ను అవకాశాల మధ్య వ్యత్యాసాలను చెరిపివేసిందని తెలిపారు.ప్రతీ విద్యార్థి నైపుణ్యం,నిరంతర అభ్యాసాలె విజయానికి దోహదం చేస్తాయని అన్నారు. ప్రపంచ విజ్ఞానాన్ని ఆహ్వానించాలని, ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అందిపుచుకోవాలి అని వివరించారు. తెలంగాణ మట్టి పరిమళాన్ని మరువ వద్దని పిలుపునిచ్చారు.అందరూ సమానంగా జీవించే సమాజమే నిజ మైన అభివృద్ధి అని తెలిపారు. ప్రతిభ ఎక్కడైనా వికసిస్తుందని, భయాన్ని, అలసటను అధికమించి ముందుకు సాగాలని అన్నారు. కృషి తో ప్రతీ విద్యార్థి అభివృద్ధి సాధ్యమే అని అన్నారు. విద్యార్థి దశ నుండే సేవా మార్గాన్నిఅనుసరించాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సిలర్ జె.బి.రావు,శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ యు. ఉమేష్ కుమార్,జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,తదితరులు పాల్గొన్నారు. కరీం నగర్ శాతవాహన యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన కార్యక్రమం అనంతరం కలెక్టరేట్ చేరుకున్న గవర్నర్ మొదటగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, డిపార్ట్మెంట్ వారీగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు. అనంతరం వందేమాతర గేయంతో కార్యక్రమాన్ని ప్రారంభించగా తదనంతరం బాలభవన్ విద్యార్థుల శాస్త్రీయ నృత్యం,అంద విద్యార్థుల పాటలను ఆలపించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సెక్రట రి దానకిషోర్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,సీపీ గౌస్ ఆలం,అదనపు కలెక్టర్ లు అశ్విని తానాజీ వాకాడే లక్ష్మి కిరణ్ మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ జిల్లా ఉన్నత అధికారులు పాల్గొన్నారు

# యువతే దేశ భవిష్యత్తు

**మొదటి పేజీ తరువాయి...** స్పందించకూడదని సూచించారు. కళాశాల యాజమాన్యం ఎప్పటికప్పుడు విద్యార్థుల నడవడిక, ప్రవర్తన పట్ల శ్రద్ధ వహించాలని ఎస్పీ సూచించారు. సీనియర్లు జూనియర్లు అనే తేడా లేకుండా స్నేహపూర్వక వాతావరణంలో విద్యాభ్యాసం కొనసాగించాలనీ,ర్యాగింగ్ వంటి చర్యలకు దూరంగా ఉండాలని, సమాజంలో ఆదర్శవంతులుగా నిలవాలన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వాడకం భవిష్యత్తును నాశనం చేస్తుందని, ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి లాంటి మత్తుపదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు అందివ్వాలని తెలిపారు. విద్యార్థులు చేడు వ్యసనాలకు దూరంగా ఉంటూ తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకుని, కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు.

# సర్వతోముఖాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి





**మొదటి పేజీ తరువాయి...**స్పష్టం చేశారు. దీంతోపాటు సమాజంలో నాటుకున్న సామాజిక రుగ్మతలను రూపుమాపాలని పిలుపునిచ్చారు. ఇందులో ప్రధానంగా వరకట్న సమస్యలు, బాల కార్మిక వ్యవస్థ, శ్రమ దోపిడిని పూర్తిగా నిరోధించాలన్నారు. సామాజిక రుగ్మతలు రూపుమాపితినే భారత్ కు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. దృఢమైన భారత్ ను నిర్మించడానికి అందరూ కలిసికట్టుగా నడుంబించాలని పిలుపునిచ్చారు.

**సమాజ అభివృద్ధికి అందరు పాటుపడాలి..**

సమాజ అభివృద్ధికి అందరు పాటుపడాలని కేవలం అధికారుల తోనే కాకుండా ప్రజలందరి సమిష్టి కృషితో సమాజం అభివృద్ధి చెందుతుందని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పేర్కొన్నారు. కరీంనగర్లో కవులు, కళాకారులకు విద్యావేత్తలకు కొదవ లేదన్నారు. వారి సేవలను జిల్లా అధికారులు ఉపయోగించుకోవాలన్నారు. సమాజంలో సమస్యల పరిష్కారానికి సమర శంఖం పూరించాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఐ. టి లే కాకుండా మనవీయా కోణంతో పని చేయాలి అని అన్నారు. వందేమాతరం గీతం జాతిని ఉగ్రూతలు ఊగించిందని తెలిపారు. నేటితో



వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తవడం దేశం గర్వించదగ్గ విషయం అన్నారు.బకిం చంద్ర చటోపాధ్యాయ రాసిన ఈ వందేమాతరం గీతం ప్రజలకు ఎప్పుడు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో తాను విస్తృతంగా పర్యటిస్తున్నానని తెలంగాణ రాష్ట్రం సుసంపన్నమైన రాష్ట్రంగా వెలుగొందుతుందని తెలిపారు. తెలంగాణ ఘనమైన వారసత్వ సంపదతో సంస్కృతికి సంప్రదాయాలతో వెలసిల్లుతున్నదని పేర్కొన్నారు. భారత్ ను అజయ శక్తిగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని గవర్నర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా అధికారులు ప్రముఖ వ్యక్తులు పరిచయం చేసుకున్నారు. ప్రముఖులు వారు చేస్తున్న సామాజిక సేవలు వివిధ కార్యక్రమాలను గవర్నర్ కు వివరించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లాలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నందుకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా అధికారులను గవర్నర్ ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణలో కరీంనగర్ జిల్లాకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని ఆ గుర్తింపును జిల్లా కలెక్టర్ యంత్రాంగం మరింత ముందుకు తీసుకుపోవడం అభినందనీయమని గవర్నర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.గవర్నర్ మొదటగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల వారీగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు. చాలా అద్భుతంగా ఏర్పాటు చేశారని జిల్లా యంత్రాంగాన్ని గవర్నర్ ప్రశంసించారు. అనంతరం వందేమాతర గేయంతో కార్యక్రమాన్ని ప్రారంభించగా తదనంతరం బాలభవన్ విద్యార్థుల శాస్త్రీయ నృత్యం, అంద విద్యార్థుల పాటలు ఆలపించారు. గవర్నర్ ను ఎంతో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సిపి గౌస్ ఆలం అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు కరీంనగర్ హుజురాబాద్ ఆర్డీవోలు కే మహేశ్వర్ రమేష్ బాబు జిల్లా ఉన్నత స్థాయి అధికారులు పుర ప్రముఖులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వరి ధాన్యాన్ని తూకం వేసి,మిల్లులకు తరలించాలి

**చురకలు విలేఖరి,పెగడపల్లి, నవంబర్ 07 :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని కొనుగోలు కేంద్రాలలో నిలువ ఉన్న వరి ధాన్యాన్ని వెంటనే తూకం వేసి మిల్లులకు తరలించాలని, అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారాన్ని చెల్లించాలని భారతీయ జనతా పార్టీ పెగడపల్లి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెగడపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో ఐకెపి, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం మండల బిజెపి నాయకులతో కలసి సందర్శించారు. అకాల వర్షాలకు నష్టపోయిన వరి పొలాలను పరిశీలించి,



ప్రభుత్వపరంగా రైతులను ఆదుకోవాలని మండల బిజెపి నాయకులు కోరారు. మండలంలోని రాజారాం పల్లి, కీచులాటపల్లి, ఎల్లాపూర్, నామాపూర్, మ్యాకవెంకయ్య పల్లి, నందగిరి, అయితుపల్లి బతికపల్లి, ఆరవెల్లి గ్రామాలలోని కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యాన్ని ఇంతవరకు తూకం వేయడం లేదని, కొనుగోలు కేంద్రాలలో గత నెల రోజుల క్రితమే రైతులు వరి ధాన్యాన్ని పోసి నిరీక్షిస్తున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి వరి ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించాలని భారతీయ జనతా పార్టీ పెగడపల్లి మండల శాఖ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎటువంటి షరతులు లేకుండా వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, ధాన్యాన్ని తూకం వేసి, బిల్లులకు తరలించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించొద్దని పెగడపల్లి మండల తహసిల్దార్ ఆనంద్ కుమార్ కు ఈ సందర్భంగా వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కోట మల్లేశం, మంద భీమయ్య, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కాకర్ల సతీష్, బిజెపి నాయకులు తిరుమణి రమణారెడ్డి, మాజీ మండలాధ్యక్షులు గంగుల కొమురెల్లి, చింతకింది అనసూయ, మార్కొండ రాజిరెడ్డి, రంగు సాగర్, పెద్ది బీరయ్య, మన్నె రమేష్, చింతకింది కిషోర్, క్యాస సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల రక్షణకు చర్యలు తీసుకోవాలి

## -సీఎంకు లేఖ రాసిన మాజీ కౌన్సిలర్ జయశ్రీ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 7 :** జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ భూముల రక్షణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ మాజీ కౌన్సిలర్ హన్మాండ్ల జయశ్రీ శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. పట్టణం లోని సర్వే 138లోని 20 గుంటల భూమి ఆక్రమణకు గురైందని, 1952 లో జగిత్యాల మున్సిపాలిటీగా ఆవిర్భ వించిందని,ఆ సమయంలో పెట్రోల్, డీజిల్, కిరోసిన్ అమ్మకాలు జరపడానికి మున్సిపాలిటీ దారం వీర మల్లయ్యకు 20 గుంటల స్థలాన్ని కేటాయించింద న్నారు.1953-54 కాస్రా పహానీలో మున్సిపాలిటీ పట్టాదారుడి కాలమ్లో, దారం వీర మల్లయ్యను అనుభవదారుడి కాలంలో చూపారని,కాలక్రమేణ 1958-59లో మాత్రం దారం వీర మల్లయ్యను పట్టాదారుడిగా చూపుతూ కిబాలా ద్వారా వచ్చినట్లు చూపుతూ పట్టాదారుడి కాలమ్లో పేర్కొన్నారని తెలిపారు.అయితే ఆ కిబాలా పత్రాన్ని పరిశీలిస్తే 1952లో అధికారులు సంతకాలు చేసినట్లు ఉండగా, పత్రాలు 1958లో జారీ చేసినట్లు ఉండటం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. 1964లో ఈ భూమిలో దుకాణ సముదాయాల నిర్మాణ అనుమతికి దరఖాస్తు చేసుకోగా అప్పుడు అభ్యంతరాలు రావడం పురపాలక సంఘం కమిటీ వేసి విచారణ జరిపి నిర్మాణ ఉత్తర్వులను నిలిపి వేసిందని పేర్కొన్నారు. 25 ఏళ్లు తర్వాత ఈ స్థలంపై 1984లో యాజమాన్య హక్కులపై వివాదం తలెత్తగా కిబాలాను తెరపైకి తీసుకవచ్చి కోర్టులో కిబాలా పత్రాన్ని సమర్పించారన్నారు.అయితే 2004లో పెట్రోల్ బంక్ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మాణించి నోటీసులు పంపిందని,దీంతో ఆక్రమణ దారులు హైకోర్టును ఆశ్రయించార న్నారు. హైకోర్టు ఈ వివాదాన్ని సివిల్ కోర్టులో తేల్చుకోవాలని సూచించింద న్నారు.న్యాయస్థానం వారి పత్రాలను పరిశీలించి ఆక్రమణదారులను పట్టా దారులుగా గుర్తించలేమని, మున్సి పాలిటీ, ఆక్రమణదారులను దిగువ సివిల్ కోర్టులో తమ యాజమాన్య హక్కులను నిరూపించుకోవాలని తేల్చి చెప్పిందన్నారు. అయితే మున్సిపాలిటీ గాని,ఆక్రమణదారులు గాని యాజ మాన్య హక్కుల నిరూపణకు కోర్టును ఆశ్రయించకపోవడం గమనార్హమన్నారు. 1964లో ఈ స్థలంలో దుకాణ సముదాయాలను నిర్మించడం చట్ట విరూద్ధమని నోటీసులు ఇచ్చిన మున్సిపాలిటీ అధికారులే 2019లో మంచాల రమేశం పేరుపై ఇంటి నిర్మాణానికి దరఖాస్తు చేసుకోగా 2020లో అనుమతులు ఇవ్వడం అధికారుల అవినీతికి అద్దం పడుతుందన్నారు. మున్సిపాలిటీ నిర్లక్ష్య ధోరణితో రూ.100 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిందని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూములను రక్షించాలని సిఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

# చట్టాలపై అవగాహన కల్గి ఉండాలి



## -జిల్లా మొదటి అదనపు జడ్జి నారాయణ

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 7 :** ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కల్గి ఉండాలని జగిత్యాల జిల్లా మొదటి అదనపు జడ్జి నారాయణ అన్నారు. జాతీయ న్యాయసేవా దినోత్స వం సందర్భంగా శుక్రవారం జిల్లా కేం ద్రంలోని స్పెషల్ సబ్ జైలులో న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మొదటి అదనపు జడ్జి నారాయణ, జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి కె. వెంకట మల్లిక్ సుబ్రహ్మణ్య శర్మలు ఖైదీలకు వివిధ చట్టాలు. న్యాయ హక్కులు, ఉచిత న్యాయ సహాయం అంశాలపై అవగా హన కల్పించారు.ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె.చంద్రమోహన్, అసిసెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఆర్. విజయకృష్ణ, సిహెచ్. అనురాధ, జిల్లా న్యాయ సేవా సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# సామూహిక వందేమాతరం గీతాలాపన



**చురకలు విలేకరి,మెట్ పల్లి, నవంబర్ 7 :** మెట్‌పల్లి పట్టణంలో వెల్లుల్ల రోడ్డులోని హనుమాన్ నగర్ హెచ్.ఎన్.డిఎస్ హనుమాన్‌నగర్ డెవల ప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో వందే మాతరం 150ఏళ్ల దినోత్సవం సంద ర్భంగా సామూహికంగా వందే మాతరం గీతాలాపన చేశారు.హె.ఎస్.డి.ఎస్. అసోసి యేట్ అధ్యక్షు లు గుంటుక గంగాధర్ మాట్లాడుతూ బ్రిటిష్ వారిని పారదోలా డానికి ఈ వందేమాతరం గీతం ఉపయోగపడిం దనీ,ఈ వందేమాతరం గీతంబంకిమ్ చంద్ర చటర్జీ వ్రాసిన ఆనందమట్ లోనిదని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఎస్ఎస్ గౌరవ అధ్యక్షులు ఇల్లేందుల శ్రీనివాస్,అధ్యక్షులు వంగపల్లి రఘుపతి, ఆసోసియేట్ అధ్యక్షులు గుంటుక గంగా ధర్, ప్రధాన కార్యదర్శి గంగుల నందు, ట్రెజరర్ నడికట్ల గంగా ధర్,సభ్యులు ద్యావన పల్లి ప్రసాద్, పడిగేల నరేష్, బింగి బాలరాజు బాస శ్రీహరి,డాక్టర్ గుంటుక రాజేష్, గొల్లపత్తిని సత్తయ్య, పారిసెల్లి రాకేష్,చెర్ల పల్లి అంజయ్య గౌడ్, చెర్ల పల్లి అశోక్ గౌడ్, మంతెన శ్రీరాములు గౌడ్ గారు రాంపెల్లి నాగ భూషణం,సోమారవి, శంకర్ అల్లకట్టు సత్యనారాయణ,మహిళలు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరానికి సహకరించాలి

## -ఇబ్రహీంపట్నం విద్యుత్ శాఖ ఇంజనీర్ సతీష్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (07) :** విద్యుత్ సరఫరాలో అంతరానికి సహకరించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం విధ్యత్ శాఖ ఇంజనీర్ సతిష్ అన్నారు. శుక్రవారం ఎఇ మాట్లాడుతు మండలం లోని ఎర్దండి గ్రామంలోని 33/11 కెవి శనివారం మరమ్మతుల దృశ్య ఉదయం 09 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని. విద్యుత్ వినియోగదారులు సహరించాలని ఎఇ కోరారు.

# కేశాపుర్‌లో కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం నవంబర్ (07) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని కేశాపుర్ గ్రామంలో యామపుర్ సహకారసంఘ అధ్వర్యం లో శుక్రవారం కోనుగోలు కేంద్రంను మాజీ ఉపసర్పంచ్,కాంగ్రెస్ పార్టీనాయకులు నల్ల రామ్ రాజ్ ప్రారంభం చేశారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోని గిట్టుబాటు ధరలు పందాలన్నారు.ఈకార్యక్రమంలో రైతులు అనంత్,సంగిత్,గంగాధర్,ముఖేష్,అరెపల్లిపుష్ప తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడిఓ గణేష్‌కు సన్మాణం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (07) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని పక్కిర్ కొండపూర్ గ్రామంలో శు క్రవారం ఇబ్రహీంపట్నం ఎంపీడీవో సిహెచ్ గణేష్‌ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగని మారుతి మండలానికి నూతనంగా రావడం పట్ల అభినందించి శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# అయ్యప్ప స్వామి దీక్ష స్వీకరించిన స్వాములు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (07) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోధుర్,ఇబ్రహింపట్నం,కేశాపుర్,కోజన్ కోత్తుర్ గ్రామాలకు చెందిన భక్తులు కార్తీక మాసం సందర్భంగా శుక్రవారం మెట్ పల్లి అయ్యప్ప స్వామి,ఎర్గట్ల అయ్యప్పస్వామి ఆలయాలలో ఆయా గ్రామాలకు చెందిన భక్తులు గురుస్వాములు మంత్రి అంజయ్య,సౌదల వినోద్ కరకమములచే మాలదారణ చేయించు కుని 41 రోజులపాటు మండలకాల దీక్షను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అయ్యప్ప స్వామి దిక్షపరులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నా రాజీనామాకు కారణం కూడా అదే..

**-ఎమ్మెల్యే తెర వెనుక రాజకీయం చేస్తున్నారు**
**-కిబాలాను అందరి సమక్షంలో ట్రాన్స్ చేయించాలి**
**-మున్సిపల్ భూమి రక్షణకై జేపీసీ ఏర్పాటు చేయాలి**
**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.భోగ శ్రావణి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 7 :** తన రాజీనామాకు కారణం కూడా పెట్రోల్ పంప్ భూమి విషయమైనని, ఎమ్మెల్యే తెర వెనుక రాజకీయం చె స్తున్నారని, కిబాలాను అందరి సమక్షంలో ట్రాన్స్ లేట్ చేయించాలని, మున్సిపల్ భూమి రక్షణకై జేపీసీ ఏర్పాటు చేయాలని బిజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. భోగ శ్రావణి అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిజేపి పార్టీ ఆఫీసులో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తాను మున్సిపల్ చైర్ పర్సన్ గా ఉన్నప్పుడే పెట్రోల్ పంపు భూకబ్జా విషయంలో మాట్లాడితే తనను టార్గెట్ చేశారన్నారు.ఒక దశలో చైర్పర్సన్‌గా తన రాజీనామాకు ఈ పెట్రోల్ పంపు వ్యవహారమే కారణమన్నారు.గతంలోనే రెండు మూడు సందర్భాల్లో తన రాజీనామాకు ముందు ఆ తర్వాత కూడా తాను మున్సిపల్ భూమి కబ్జాతో పాటు పెట్రోల్ పంప్ వ్యవహారం పై మీడియా సమావేశంలో ఏర్పాటు చేసి ప్రస్తావించినట్లు గుర్తు చేశారు. యావర్ రోడ్డు విస్తరణ కై తొలి ప్రయత్నం గా మాస్టర్ ప్లాన్ ప్రకారం డివైడర్ కడుతున్న సందర్భంలో ఐదు ఫీట్లు ఆర్ అండ్ బి ఆఫీస్ సైడ్ అలైన్మెంట్ చేయించినట్లు తెలిపారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం డివైడర్ కడితే పెట్రోల్ పంపు విషయం బయటకు వస్తుందని,పంపు విషయం బయటకు వస్తుందని ఒత్తిడి తీసుకువచ్చారన్నారు. ఒక దశలో మొదలు పెట్టిన డివైడర్ నిర్మాణాన్ని సైతం మార్చి కట్టేలా చేసారని, కబ్జాలకు పాల్పడిన వారిని కాపాడేందుకు అప్పుడున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తనను నడిరోడ్డు పైన నిలబెట్టి ఇది తమ వ్యక్తిగత విషయం నువ్వు తలదూర్చకని ఒత్తిడి తీసుకొచ్చారన్నారు.పెట్రోల్ పంపుకు అన్ని అనుమతులు ఉన్నట్లయితే ఆరోజు తన మీద ఒత్తిడి తీసుకురావడానికి కారణం ఏంటని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను ఉద్దేశిస్తూ వ్యాఖ్యలు చేశారు.నిజాలు తెలిసి కూడా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తెర వెనుక రాజకీయాలు చేస్తున్నారని.1948 సెప్టెంబర్ 17న నిజాం పాలనా ముగిసి 1949 ఇండియన్ స్టాంప్ యాక్ట్ అమల్లోకి వస్తే 1952లో అసలు అమలులో లేని కిబాల ద్వారా స్థలం కొన్నట్టు ఏ విధంగా తెరపైకి వచ్చిందో అర్థం కావడం లేదన్నారు.ఈ విషయంలో ఇప్పటికే అధికారులపై రాజకీయ ఒత్తిళ్లు ఉందని సందేహాత్మకంగా ఉన్న కిబాల పత్రాన్ని అందరి సమక్షంలో ట్రాన్స్లేట్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ను కోరారు. తాను చైర్ పర్సన్ గా ఉన్నప్పుడు ఈ వ్యవహారానికి సంబంధించి ఎలాంటి రికార్డులు మున్సిపల్‌లో లభించలేదన్నారు.40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న జీవన్ రెడ్డి ఇప్పటి కైనా ఈ వ్యవహారంపై మాట్లాడడం హర్షించదగ్గ విషయమని, అయితే మున్సిపల్ ప్రభుత్వ భూముల రక్షణకై పార్టీలకు అతీతంగా కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అవసరమైతే మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక జేపీసీ ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. ప్రజల ఆస్తి ప్రజలకు చెందేలా చేయాలని ఇందుకు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ సహకారం ఉంటుందని తెలిపారు.ఇక ఇటీవల అర్బన్ ఇన్ఫ్రాడెవలప్మెంట్ ఫండ్స్ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తే స్థానిక ఎమ్మెల్యే తానే తీసుకువచ్చినట్లు గా చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. జగిత్యాలను ఎడ్యు కేషనల్ హబ్ గా మార్చేందుకు ఎంపీ అరవింద్ కృషి చేస్తున్నారని అందులో భాగంగానే జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయాన్ని తీసుకు వచ్చినట్లు స్పష్టం చేశారు.బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి, జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు మ్యాదరి అశోక్,బొడ్డు పెద్ద గంగారం, జిల్లా కార్యాలయ కార్యదర్శి జంబర్తి దివాకర్,జిల్లా కార్యదర్శులు పాత రమేష్,సాంబారి కళావతి,సిరికొండ రాజన్న,గాదాసు రాజేందర్, మద్రిపల్లి సాగర్,ఇట్యాల రాము, కాశెట్టి తిరుపతి, గడ్డల లక్ష్మి, మామిడాల కవిత, బద్దెల గంగరాజం తదితరులు పాల్గొన్నారు.

# జనజాగృతి గీతం వందేమాతరం

**-ధర్మపురి తహసీల్దార్ ఏరుకొండ శ్రీనివాస్**



**చురకలు విలేకరి,ధర్మపురి, నవంబర్ 7 :** వందేమాతరం జనజాగృతి గీతమని ధర్మపురి తహసిల్దార్ ఏరుకొండ శ్రీనివాస్ అన్నారు.భారత స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి, నేటికీ జాతీయ గౌరవాన్ని మరియు ఐక్యతను పెంపొందిస్తున్న బంకించంద్ర చటర్జీ రచించిన అద్భుత గీతం వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా,రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం ధర్మపురి తహసీల్దార్ కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ ఏరుకొండ శ్రీనివాస్,అధికారులు మరియు సిబ్బందితో కలిసి సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు.అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ భారతదేశం భారీ సామాజిక,సాంస్కృతిక,రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలంలో, జాతీయ గుర్తింపు భావన పెరుగుతున్న సందర్భంలో వందేమాతరం గీతం మాతృభూమిని బలం,శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా నిలిపిందన్నారు. జాతీయ సమైక్యతను,ఆత్మగౌరవాన్ని పెంపొందించిందని,కొద్ది కాలంలోనే ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారిందన్నారు.మన గర్వం,గౌరవం, ఉమ్మడి గుర్తింపును ప్రతిబింబిస్తూ మనందరినీ ఐక్యపరిచే ఈ జాతీయ గేయాన్ని గౌరవించడం ప్రతి భారతీయుడి కర్తవ్యమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ తిరుపతి, సీనియర్ అసిస్టెంట్ అనిల్, ఆర్ ఐ భాస్కర్ రావు, సర్వేయర్ పరమేశ్వర్, అన్ని గ్రామాల జీపివో, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కరాటే పోటీల బ్రోచర్ ఆవిష్కరణ

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 7 :** పవన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో డిసెంబర్ 7న జగిత్యాల పట్టణంలోని పొన్నాల గార్డెన్ లో నిర్వహించనున్న 2వ రాష్ట్ర స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ - 2025 పోటీల బ్రోచర్ ను కరీంనగర్ లోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ప్రముఖ సినీ హీరో, కరాటే లెజెండ్ సుమన్ తల్వార్ ఆవిష్కరించారని స్పోర్ట్స్ కరాటే జగిత్యాల జిల్లా అధ్యక్షులు మద్రి పెల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ చీఫ్ఆర్గనైజర్ ఆరుముల్ల పవన్, జగిత్యాల కరాటే ఛైర్మెన్ మద్రిపెల్లి లింగయ్య, సీనియర్ కరాటే మాస్టర్ తిరుమల నరేష్, కో ఆర్గనైజర్ కాంబ్లి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



## డీసీఎంఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (07) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో డిసియంఎస్ ఆధ్వర్యంలో వరిదాన్యం కొనుగోలు కేంద్రన్ని ఇబ్రహింపట్నం మార్కెట్ డైరెక్టర్ బూస రాజేశ్వర్ శుక్రవారం ప్రారంభించారు.ఈకార్యక్రమంలో ఎలుక అశోక్‌గౌడ్, కాంగ్రెస్ యువ నాయకులు దేశెట్టి జీవన్, జాన శంకర్, తేలు రమేష్,బైన నడిపి మల్లయ్య, రైతులు చుక్కబట్ల రాజేష్, పుప్పాల మహేష్, దాతర్క షరీఫ్, అడప నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత



**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, నవంబర్ 7 :** ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పరు శుక్రవారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుకున్నట్లు ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కథలాపూర్ మండలం నుండి అక్రమంగా ఆర్మూర్ కు అనుమతులు లేకుండా టిప్పర్ లో ఇసుక తరలిస్తుండగా టిప్పర్ ను ఆర్ ఐ ఎన్.కాంతయ్య ఫిర్యాదు మేరకు పట్టుకున్నట్లు తెలిపారు. వాహనాన్ని సీజ్ చేసి వాహన యాజమాని, డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## నీటిలో పడి యువకుడి మృతి



**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, నవంబర్ 7 :** ఇబ్రహీంపట్నం మండలంలోని మూలరాంపూర్ గ్రామ శివారులోని సదర్ మాట్ ప్రాజెక్టు వద్ద చేపలు పడుతూ నిర్మల్ జిల్లా మామడ మండలం పోన్కల్ గ్రామానికి చెందిన పల్లికొండ సిద్దార్థ(18) అనే యువకుడు ప్రమాదవశాత్తు నీటిలో పడి మృతి చెందినట్లు ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం సిద్దార్థ చేపలు పట్టడానికి సదర్ మాట్ ప్రాజెక్టు గేట్ నంబర్ 52 ప్రమాదవశాత్తు నీటి పడి మృతి చెందాడని,మృతుని తండ్రి పల్లికొండ గంగన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సామూహిక వందేమాతరం గీతాలాపన



**చురకలు విలేకరి, గొల్లపల్లి, నవంబర్ 7 :** వందేమాతరం గేయం రచించి 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా శుక్రవారం గొల్లపల్లి మండలంలోని చిల్వకూడురు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులచే వందేమాతరం గేయం ఆలపించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కె. విజయలక్ష్మి, ఆయా లక్ష్మి, పిల్లలు పాల్గొన్నారు.

# జాతీయ హాకీ అసోసియేషన్ శతాబ్ది వేడుకలు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 7 :** భారత జాతీయ హాకీ అసోసియేషన్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శతాబ్ది (సెంటినరీ) వేడుకలను శుక్రవారం దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామగిరి మండలం సెంటినరీ కాలనీ రాణి రుద్రమాదేవి క్రీడా మైదానంలో హాకీ మ్యాచ్‌లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు, ఐఎన్‌టియూసీ సెంట్రల్ సెక్రటరీ ఏ.రామారావు ముఖ్య అతిథులుగా హాజరై క్రీడలను



ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత జాతీయ క్రీడ హాకీ అత్యంత ప్రజాదరణ పొందిన క్రీడని, ఒలింపిక్స్‌లో భారతదేశానికి తొలి బంగారు పతకాలు అందించిన క్రీడ హాకీయన్నారు. దాన్ని స్ఫూర్తిగా తీసుకుని దేశంలోని ప్రతి గ్రామానికి హాకీ క్రీడను పరిచయం చేసిన భారత హాకీ అసోసియేషన్, గత శతాబ్ద కాలంలో అట్టడుగున ఉన్న క్రీడాకారులకు చేయూతనందించి, దేశానికి అత్యుత్తమ హాకీ క్రీడాకారులను అందించడం గర్వకారణమన్నారు. గత వందేళ్ల స్ఫూర్తిదాయక సేవలను స్మరించుకుంటూ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించడంలో పెద్దపల్లి హాకీ అసోసియేషన్ భాగస్వామ్యం కావడం అభినందనీయమన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా హాకీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ముకేష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ సలీం, సభ్యులు కె.ఎల్.ఎన్. ప్రసాద్, సదానందం, నరసింహారెడ్డి, శేషగిరి, నాగరాజు, ఆరిఫ్, చంద్రపాల్, రంజిత్, రాజ్ నిఖిల్, అద్దూరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఊపిరి తీసుకునే కొత్త జీవితం


# లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ ద్వారా ఆశాకిరణం

### -డాక్టర్లు వడ్డెపల్లి చేతన్ రావు, భలే మంజునాథ్




**చురకలు ప్రతినిధి,హనుమకొండ నవంబర్ 07 :** మందులతో నియంత్రించలేని తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్న రోగులకు లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ జీవం తిరిగి ఇచ్చే వైద్య పద్ధతి.ఇందులో దెబ్బతిన్న ఊపిరి తిత్తులను బ్రెయిన్‌డెడ్ దాతలఆరోగ్యకరమైన ఊపిరితిత్తులతో మార్చి రోగులు తిరిగి స్వేచ్ఛగా శ్వాసించగలుగుతారని హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ కన్సల్టెంట్ ట్రాన్స్‌ప్లాంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ వడ్డెపల్లి చేతన్ రావు ఆసుపత్రి అన్నారు.శుక్రవారం హనంకొండ బాలసముద్రం యశోద హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భారతదేశంలో ఈ రంగంలో ఇటీవల సంవత్సరాల్లో గణనీయమైన పురోగతి సాధించబడింది. హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రులు దేశంలోనే ప్రముఖ లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ కేంద్రంగా ఎదిగాయి. ఇక్కడ పల్మనరీ ఫైబ్రోసిస్, కప్ట్, బ్రాంకీక్టాసిస్,పోస్ట్-కోవిడ్ లంగ్ డ్యామేజ్ వంటి సంక్లిష్ట వ్యాధులకు విజయవంతమైన ట్రాన్స్‌ప్లాంట్లు నిర్వహించబడ్డాయి.అనంతరం హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ సర్జన్ భలే మంజునాథ్ మాట్లాడుతూ ఇందులో ఒక చారిత్రాత్మక ఘట్టంగా,యశోద ఆసుపత్రులు భారతదేశంలో మొదటి సారిగా పారాక్వాట్ వల్ల జరిగిన ఊపిరితిత్తుల ఫైబ్రోసిస్‌కి విజయవంతమైన లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ చేశారు. మరో విశేష ఘట్టంగా,12 సంవత్సరాల వయస్సు గల బాలుడు పారాక్వాట్ కారణంగా ఊపిరితిత్తుల నష్టం పొందిన తర్వాత ప్రపంచంలోనే అత్యంత పిన్న వయస్కుడిగా విజయవంతంగా లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ పొందాడు.ట్రాన్స్‌ప్లాంట్ తర్వాత సంరక్షణ చాలా ముఖ్యం ఇన్ఫెక్షన్ నియంత్రణ, క్రమం తప్పని ఫాలోఅప్‌లు,పునరావాసం మానసిక ప్రోత్సాహం దీర్ఘకాల ఫలితాలకు కీలకం.చాలా మంది రోగులు ఇప్పుడు సాధారణ జీవితానికి తిరిగి వచ్చి విద్య, ఉద్యోగం,కుటుంబ జీవితాన్ని ఆనందంగా కొనసాగిస్తున్నారు.ఈ అద్భుతాల వెనుక అవయవదానం అత్యంత ముఖ్యమైనది. ఒక్క దాత ఎనిమిది ప్రాణాలను రక్షించగలడు. ప్రతి ఒక్కరూ అవయవదానం చేయాల నే సంకల్పం తీసుకుంటే మరెంతో మందికి జీవనావకాశం లభిస్తుందనీ అన్నారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది సాయి వెంకట మద్దు, విజయ్ పాల్గొన్నారు.

## కమాన్‌పూర్ ఎంపీఓగ సౌమ్య



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 7 :** కమాన్‌పూర్ మండల పంచాయతీ అధికారిగా సౌమ్యశుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీఓగా పనిచేసిన కాటం భాస్కర్ నర్సంపేటకు మున్సిపల్ కమిషనర్‌గా వెళ్లడంతో స్థానంఖాళీ అయింది.దీంతో పనిచేస్తున్న అల్వాల మారుతిని ఇన్చార్జి ఎంపీఓగా నియమించారు.పూర్తిస్థాయి ఎంపీఓలేకపోవడంతో గ్రూప్2లో ఉత్తీర్ణత సాధించిన సౌమ్యను మొదటి పోస్టింగ్ కమాన్‌పూర్‌లో ఇవ్వడం జరిగింది. దీంతో ఆమె శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు.

### వందేమాతరంకి 150 ఏళ్లు

# గుండెల్లో గర్వం నింపిన గీతం

### -వందేమాతరం అనేది ఒక మాట కాదు, ఒక స్ఫూర్తి - ఒక తపన - మొల్మురి శ్రీనివాస్

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 7 :** సెంటినరీకాలనీ లోని తెలంగాణ చౌరస్తాలో వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా లయన్స్ క్లబ్ LCIF కో ఆర్డినేటర్,బీజేపీ ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు ములుమూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో దేశభక్తి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొని, ఏకస్వరంతో వందేమాతరం జాతీయ గీతం ఆలపించి దేశభక్తిని వ్యక్తపరిచారు.మోలుమూరి శ్రీనివాస్




గారు మాట్లాడుతూ ప్రతి భారతీయుడు జాతీయ భావాలతో నిండిపోవాలి. వందేమాతరం అంటే 'తల్లికి వందనం' అనే అర్థం.ఆ స్ఫూర్తితో ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను అర్పించారు.వారి త్యాగాలను స్మరించుకోవడం మన కర్తవ్యం. నేటి యువత మంచి భవిష్యత్తు నిర్మాణానికి బాధ్యతగా వ్యవహరించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్, మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి,క్లబ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్,ప్రగతి విద్యా సంస్థల చైర్మన్,క్లబ్ కార్యదర్శి అబు కేశవరెడ్డి, వాణి స్కూల్ పి.టి. తిరుపతి, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ బర్ల శ్రీనివాస్ ,మెరుగు శ్రీకాంత్,రంజిత్,రవీందర్, దేవదాసు, కోటి పాల్గొన్నారు.భద్రతా ఏర్పాట్లను రామగిరి ఏఎస్ఐ స్వామి,కానిస్టేబుల్ కుమార్ స్వామి,మదనయ్య పర్యవేక్షించారు.

## వందేమాతరం గేయాలాపన

### -హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 07 :** దేశ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గేయం 150 ఏండ్లు అయిన సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వందేమాతరం గేయాలపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.వందేమాతరం గేయాలపన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా,ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది,విద్యార్థులు హాజరై,గీతాలాపన చేశారు. కార్యక్రమంలో ఏవో రాంరెడ్డి, సీపీఓ శ్రీనివాసాచారి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిపిఆర్ఓను సస్పెండ్ చేయండి

### -కళాకారుల సీనియర్ కళాకారుల మనోగతం

**చురకలు విలేఖరి,కరీంనగర్, నవంబర్,07 :** కరీంనగర్ డిపిఆర్ఓ డిస్టిక్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ సాంస్కృతిక మండలి కన్వీనర్ తన ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ చనిపోయిన కళాకారులు ఎవరో సాహితివేత్తలు ఎవరో సీనియర్ కళాకారులు ఎవరు తెలవకుండా నెట్ లో చూసి జిల్లా యంత్రాంగానికి పేర్లు సబ్మిట్ చేయడం వారికి వృత్తి పట్ల ఉన్న నిబద్ధతను తెలియజేస్తుందని కృపధానం తెలిపారు. గవర్నర్ పర్యటనలో భాగంగా కళాకారుల స్వచ్ఛంద సంస్థల సాహితివేత్తల విద్యా వేదికల తో వారు ముచ్చటించనున్న కార్యక్రమంలోప్రభుత్వ అవార్డులు స్వీకరించిన కళాకారులను విస్మరించి తనకు తోచింది నెట్లో చూసి జిల్లా యంత్రాంగానికి నోటు ఇవ్వడం పట్ల తీవ్ర నిర్మిస్తున్న వ్యక్తపరుస్తున్నామని, ఈ విషయం రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కి కూడా తెలియజేస్తామని కృపదానం తెలిపారు.సాంస్కృతిక మండలి కరీంనగర్ నుండి సీనియర్ కళాకారులు ఎవరు జూనియర్ కళాకారులు ఎవరు తెలవకుండా వ్యవహరించడం తప్పు కరీంనగర్ జిల్లాలో కరీంనగర్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ స్థాపించి 43 సంవత్సరాలుగా వివిధ గ్రామీణ కళారూపాల పరిరక్షణకు పాటు అనేక ప్రభుత్వ అవార్డులు స్వీకరించిన తనకు సీఎం ఎక్సలెన్సీ అవార్డు కీర్తిపురస్కార గ్రహీత మహాత్మాగాంధీ పురస్కారం ఇలా అనేక వందలాది పురస్కారాలను స్వీకరించినని, స్థానిక సీనియర్ కళాకారుడు తెలంగాణ రాష్ట్ర జానపద వృత్తి కళాకారుల సమైక్య అధ్యక్షుడు ఇతర సీనియర్ కళాకారులను సమావేశానికి ఆహ్వానించకపోవడం వారి కృషిని వారి సేవను అవమానపరచడమే దీనికి నిరసనగా డి పి ఆర్ ఓ. వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ కోరుతూ త్వరలోనే కార్యవర్గం సమావేశమై సీనియర్ కళాకారులందరూ సమావేశమై ఒక కార్యచరణ రూపొందిస్తామని ఈ కృపాదానం రాష్ట్ర అధ్యక్షుడు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేత

### -మండల విద్యాధికారి శోభారాణి



**చురకలు విలేఖరి వీణవంక నవంబర్ 07 :** వీణవంకలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టి సాట్, ప్రధానోపాధ్యాయుల సంఘ ఆధ్వర్యంలో క్విజ్, వ్యాసరచన,ఉపన్యాస పోటీలు మండల స్థాయిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహించారు.ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్, బహుమతులను మండల విద్యాధికారిని శోభారాణి చేతుల మీదుగా అందజేశారు.కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మో ఇస్ బేగ్ , ఉపాధ్యాయ పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ గెలుపుతో కొత్త చరిత్ర సృష్టించబోతున్నాం

**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**



**చురకలు విలేఖరి,కరీంనగర్, నవంబర్, 07 :** జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ పెద్ద మెజార్టీతో గెలుపొందడం ఖాయమని దీంతో కొత్త చరిత్ర సృష్టించ బోతున్నామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ తండ్రి చిన్న శ్రీశైలం ను రాజేందర్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ లో రాజేందర్రావు ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించబోతున్నారని తెలిపారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు అభివృద్ధికి మలుపు అని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ పరిధిలోని ఓటర్లందరూ అత్యధిక మెజార్టీతో నవీన్ యాదవ్ గెలిపించాలని రాజేందర్రావు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మూల వెంకట రవీందర్ రెడ్డి, లక్ష్మణ్ రాజ్, వజీర్ భాయ్ అనంతుల రమేష్, బట్టు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రతి రైతుకు న్యాయం

**-చైర్మన్లు వైనల రాజు ,ఇనగంటి భాస్కరరావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర నవంబర్ 7 :** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రతి రైతుకు న్యాయం జరుగుతోంది అని కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని- జూలపల్లి, నాగారం, రొంపికుంట, గొల్లపల్లి, గుండారం గ్రామాల్లో...వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మంథని నియోజకవర్గం లోని రైతాంగానికి మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రైతులకు సహకారాలు అందించడం జరిగిందని అన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులకు విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి దాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతులకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని సన్న వడ్లకు గాను ప్రభుత్వం క్వింటాలుకు 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గత సర్కార్ క్వింటాలుకు ఐదు కిలోలు రైతుల నుండి ధాన్యాన్ని కోత వేసేదని ప్రస్తుత ప్రభుత్వం అటువంటిది ఏమీ చేయడం లేదా అని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిందం తిరుపతి, గుండారం మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు, డైరెక్టర్ల ఆడవాళ్ళ చంద్రయ్య, కార్యదర్శి తిమ్మరాజు సంతోష్ కుమార్ మాజీ సిబ్బంది రేగుల కుమార్ ,రవీందర్ ,సాబీర్ తదితరులు పాల్గొన్నారు.

**గుండారంలోనే వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేస్తాం.**

కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామపంచాయతీ పరిధి రాజేంద్రనగర్ లో నీ సర్వే నంబర్ 216 లో వ్యవసాయ మార్కెట్ ను రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ఏర్పాటు చేయడం జరుగుతుందని కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనల రాజు తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పించడం జరిగిందని ఇక్కడ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పడితే గుండారం వాసులకు జీవనోపాధి కలుగుతుందని వైనాల రాజు పేర్కొన్నారు. కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ లో ఐదు కోట్ల నిధులు ఉన్నాయని ఆదేశాలు రాగానే ఇక్కడ పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.

## వరి ధాన్యం కొనుగోళ్లను

# వేగవంతం చేయాలి




**చురకలు విలేఖరి,పెగడపల్లి, నవంబర్ 07 :** కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉన్న వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, మొక్కల సంరక్షణలో తగు జాగ్రత్తలు తీసుకుని మొక్కలను సంరక్షించాలని సిబ్బందికి పెగడపల్లి ఎంపీడీఓ ఇ. ప్రేమ్ సాగర్ ఆదేశించారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని రాజారాంపల్లి, కీచులాటపల్లి , ఎల్లాపూర్ గ్రామాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఇ. ప్రేమ్ సాగర్ శుక్రవారం సందర్శించి ఆయా గ్రామాల్లోని నర్సరీలను, పల్లె ప్రకృతి వనాలను, వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. మొక్కల సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వన సేవకులకు, క్షేత్ర సహాయకులకు పలు సూచనలు చేశారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని పరిశీలించి మార్చురైజేషన్ గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శశికుమార్ రెడ్డి, ఈజీఎస్ ఏపీఓ అనిల్ కుమార్, టిఏ నాని, గ్రామ పంచాయతీ కార్యదర్శులు నరేందర్, డి శ్రీనివాస్, క్షేత్ర సహాయకులు మల్లేశం, లక్ష్మి, కారోబార్ సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కార్యాలయాలలో

# వందేమాతరం గీతాలాపన



**-వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు**


**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (07) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,యామపుర్, ఫకిర్ కోండపుర్,వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్,ఎర్దండి,కోమటి కోండా పుర్, వర్షకోండ, డబ్బ,ఇబ్రహింపట్నం, అమ్మకపేట్, ఎర్రపుర్,కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామపంచాయతీ, ఇబ్రహిం పట్నం మండల కేంద్రం లోని తహశీల్ , మండల పరిషత్,పోలిస్ స్టేషన్ తదితర కార్యాలయలలో వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారంవందేమాతరం గీతన్ని ఆలపించారు. ఈసందర్భంగా వందేమాతర గితం దేశభక్తిని గుర్తు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ వరప్రసాద్, ఎంపిడిఓ గణేష్, ఎస్ ఐ అనిల్,డీప్యుటీ తహశీల్దార్ ప్రసాద్,పలుకార్యలయాల అదికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు,అంగన్వాడీ టిచర్లు,ఆశకార్యకర్తలు,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో "వందేమాతరం" గేయాలాపన




**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 7 :** స్వాతంత్ర ఉద్యమంలో ప్రజల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి 150 యేండ్లు పూర్తయింది. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో శుక్రవారం ఉదయం సామూహికంగా వందేమాతరం గేయాలాపన చేయాలన్న ప్రభుత్వ ఉత్తర్వు మేరకు కరీంనగర్ కలెక్టరేట్లో వందేమాతరం గేయాన్ని ఉద్యోగులు ఆలపించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే,లక్ష్మి కిరణ్,మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,డిఆర్వో వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.

## గవర్నర్‌చే గోల్డ్ మెడల్ అందుకున్న కమాన్‌పూర్ విద్యార్థిని



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 7 :** కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన సమ్రీన్ ఖాతూన్ రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ వర్మ చేతులమీదుగా శుక్రవారం గోల్డ్ మెడల్ అందుకున్నారు. కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన వ్యాపారి రఫీక్ అహ్మద్ ఖాన్ కూతురు శాతవాహన యూనివర్సిటీలో ఉర్దూ మీడియం పట్టా సాధించారు. శాతవాహన పట్టభద్రుల స్నాతకోత్సవం సందర్భంగా కరీంనగర్లో జరిగిన కార్యక్రమంలో జిష్ణు దేవ్ వర్మ చేతులమీదుగా గోల్డ్ మెడల్ తో పాటు ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. సమ్రీన్ ఉర్దూ మీడియం ఎంఏ లో 80 శాతం మార్కులతో ఉర్దూ మీడియం లో టాపర్గా నిలిచారు దీంతో ఆమెను గవర్నర్ చేతుల మీదుగా సన్మానించి గోల్డ్ మెడల్ తో పాటు ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఆమె గోల్డ్ మెడల్ సాధించడం పట్ల ముస్లిం మైనార్టీ నాయకులు షౌకత్ ఖాన్, ఇమామ్, లల్లు, వసీం ఖాన్, మతిన్ ఖాన్, కే ఉపేందర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## మండల స్థాయిలో వ్యాసరచన పోటీలు

**-సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్ అవర్ డెయిలీ లైఫ్ టాపిక్ లో మండల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 07 :** టి సాట్ నెట్‌వర్క్ తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ వారు శుక్రవారం ఎల్లారెడ్డిపేట జెడ్పిహెచ్ఎస్.ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్ అవర్ డెయిలీ లైఫ్ టాపిక్‌లో మండల స్థాయిలో నిర్వహించారు,వ్యాసరచన పోటీ లో ప్రథమ బహుమతి పొంది జిల్లా స్థాయికి ఎంపికైన జడ్పీహెచ్ఎస్ రాచర్ల గొల్లపల్లి 9వ,తరగతి విద్యార్థిని ల్యాగల త్రిపురను సర్టిఫికెట్‌తో అభినందిస్తున్న ఎల్లారెడ్డిపేట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోహర చార్యులు జెడ్పి హెచ్ ఎస్ .రాచర్ల గొల్లపల్లి ప్రధానోపాధ్యాయులు మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మోదీ ఓట్ చోరీ కాదు ...140 కోట్ల మంది దిల్ చోరీ

**-బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం**



**చురకలు విలేఖరి: పెగడపల్లి నవంబర్ 07 :** భారత జాతీయ ఎన్నికల కమిషనర్ ను ఉద్దేశించి ప్రశాంతంగా ఉద్యోగ విరమణ చేయలేరని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక వాద్రా చేసిన వ్యాఖ్యలు భారతదేశంలో బయోత్పాతాన్ని సృష్టించే విధంగా ఉన్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం అన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓట్ చోరీ కాదని 140 కోట్ల ప్రజల హృదయాన్ని చూరగొన్నారని ఎన్నికలు రాగానే కాంగ్రెస్ పార్టీకి ప్రజాస్వామ్యం రాజ్యాంగం గుర్తుకొస్తాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం విమర్శించారు. రాజ్యాంగాన్ని జేబులో పెట్టుకొని ప్రజాస్వామ్యం,రాజ్యాంగం ప్రమాదంలో పడిందని మైనారిటీలు ప్రమాదంలో ఉన్నారని రిజర్వేషన్లు ప్రమాదంలో ఉన్నాయని హిందీ భాషను రాష్ట్రాలపై బలవంతంగా రుద్దడం వలన ప్రాంతీయ భాషలు ప్రమాదంలో పడ్డాయని దుష్ప్రచారం చేసి ఇప్పుడు కొత్తగా మీ ఓటు ప్రమాదంలో పడిందని ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వం కలిసి మీ ఓటును దొంగిలిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తుందని, ఇవన్నీ ఏవీ ప్రమాదంలో పడలేదని ప్రమాదంలో పడింది 65 సంవత్సరాలు దేశాన్ని పాలించిన నెహ్రూ కుటుంబం, కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రమాదంలో పడబోతుందని తెలుసుకొని దేశప్రజల దృష్టిని మరల్చడానికి ఓటు చోరీ జరిగిందని పేర్కొనడం అర్థరహితమన్నారు.స్వాతంత్రానంతరం నెహ్రూ కాలం నుండి అసలైన ఓటు చోరీకి పాల్పడింది నెహ్రూ కుటుంబ సభ్యులేనని విమర్శించారు.1947 సంవత్సరంలో మొదటి సారిగా ప్రధానమంత్రి ఎన్నికకు రాజ్యాంగ పరిషత్ లోని 15 ఓట్లకుగాను 12ఓట్లు సాధించిన సర్దార్ పటేల్ ప్రధాన మంత్రి కాకుండా ఒక్క ఓటు వచ్చిన నెహ్రూ ప్రధాన మంత్రి అయి ఓటు చోరీకి పాల్పడ్డారని అన్నారు.తర్వాత అద్దదారిలో గెలిచిన ఇందిరాగాంధీ నియామకం చెల్లదని అలహాబాద్ హైకోర్టు తీర్పు ఇస్తే తీర్పును కాలరాసి అత్యవసర పరిస్థితి ప్రకటించి ఓటు చోరీకి పాల్పడ్డారని అన్నారు.1968లో సోనియా వివాహం జరిగితే 16 సంవత్సరాల వరకు భారత పౌరసత్వం తీసుకోలేదని కాని 1983లో జరిగిన ఎన్నికల్లో సోనియా ఓటు వేసి ఓటు చోరీకి పాల్పడిందని పీవీ నరసింహారావు ప్రధాన మంత్రి అయ్యక జరిగిన బల ప్రదర్శనలో పార్లమెంటు సాక్షిగా ఎంపీలను కొనుగోలు చేసి డబ్బుల సూటుకేసులు మార్చుకొని ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేసి ఓటు చోరీకి పాల్పడింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు.2024లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో 100నియోజకవర్గాల్లో ఓటు చోరీ జరిగింది అని చేస్తున్న ప్రచారం అది నిజమే అయితే కాంగ్రెస్ పార్టీ గెలిచిన 99 పార్లమెంటు నియోజకవర్గాలతో పాటు హైదరాబాద్ నుండి గెలిచిన అసదుద్దీన్ నియోజవర్గాల్లో మరియు కర్ణాటకలోని నంజగౌడ ఎన్నిక చెల్లనేరదు కర్ణాటక హైకోర్టు ఇచ్చిన తీర్పును ఒప్పుకొని కాంగ్రెస్ పార్టీ ఓటు చోరీకి పాల్పడినట్లు రాహుల్ గాంధీ ఒప్పుకోవాలని అన్నారు. బిజెపి ఓటు చోరీకి పాల్పడేది అయితే వాజపేయి గారు ఒక్క ఓటు తేడాతో ప్రధాన మంత్రి పీఠాన్ని వదులుకునే వారు కాదనే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గుర్తెరగాలి అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు భారతదేశాన్ని ధర్మ సత్రంగా మార్చి పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్ ల నుండి వచ్చిన రోహింగ్యాలకు అక్రమ చొరబాటు దారులకు ఓటు హక్కు కల్పించి ఓటు బ్యాంకుగా మార్చుకుందని ఆరోపించారు.ఆపరేషన్ సింధూర్ ను పాక్ విదేశాంగ మంత్రి ఒప్పుకున్న రాహుల్ ఒప్పుకోలేదని ఇప్పుడు నేపాల్ లో జరిగిన సంఘటన భారత్ లో జరిగే ప్రమాదం ఉందని వ్యాఖ్యానించడం శత్రుదేశాలకు మద్దతు తెలిపే విధంగా ఉన్నాయని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి నాయకులకు గ్యారంటీ వారంటీ అయిపోయిందని అందుకే మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.

## మెట్‌పల్లిలో సామూహిక వందేమాతరం గీతాలాపన



**చురకలు విలేకరి, మెట్‌పల్లి,నవంబర్ 7 :** మెట్‌పల్లి పట్టణంలో వెల్లుల్ల రోడ్డులోని హనుమాన్ నగర్ హెచ్. ఎన్. డివన్ హనుమాన్ నగర్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో వందేమాతరం 150 ఏళ్ల దినోత్సవం సందర్భంగా సామూహికంగా వందేమాతరం గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా హె.ఎస్.డి.ఎస్. అసోసియేట్ అధ్యక్షులు గుంటుక గంగాధర్ మాట్లాడుతూ బ్రిటీష్ వారిని పారదోలడానికి ఈ వందేమాతరం గీతం ఉపయోగపడిందనీ, ఈ వందేమాతరం గీతం బంకిమ్ చంద్ర చటర్జీ వ్రాసిన ఆనందమట్ లోనిదని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఎన్ఎస్ గౌరవ అధ్యక్షులు ఇల్లేందుల శ్రీనివాస్, అధ్యక్షులు వంగపల్లి రఘుపతి, అసోసియేట్ అధ్యక్షులు గుంటుక గంగాధర్, ప్రధాన కార్యదర్శి గంగుల నందు, ట్రెజరర్ నడికట్ల గంగాధర్, సభ్యులు ద్యావన పల్లి ప్రసాద్, పడిగేల నరేష్, బింగి బాల రాజు బాస శ్రీహరి, డాక్టర్ గుంటక రాజేష్, గొల్ల పత్తిని సత్తయ్య, పారిసెల్లి రాకేష్, చెర్ల పల్లి అంజయ్య గౌడ్, చెర్ల పల్లి అశోక్ గౌడ్, మంతెన శ్రీరాములు గౌడ్ గారు రాంపెల్లి నాగ భూషణం, సోమా రవి, శంకర్ అల్లకట్టు సత్యనారాయణ, మహిళలు పాల్గొన్నారు.

## రాష్ట్ర డిజిపిని కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 7 :** తెలంగాణ రాష్ట్ర డిజిపిగా బాధ్యతలు స్వీకరించిన శివధర్ రెడ్డిని శుక్రవారం హైద్రాబాద్‌లో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా డిజిపి శివధర్ రెడ్డికి ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## రామకృష్ణ విద్యార్థికి గోల్డ్ మెడల్



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 7 :** కరీంనగర్ లో శుక్రవారం జరిగిన శాతవాహన యూనివర్సిటీ ద్వితీయ స్నాతకోత్సవంలో జగిత్యాల రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన విద్యార్థిని జే. సంగీత ఎంఏ తెలుగులో అత్యధిక మార్కులు సాధించి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా బంగారు పతకాన్ని అందుకుంది. కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యు ఉమేష్ కుమార్, సెంట్రల్ వర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య ఇ ఓ రావు జే.సంగీత ను అభినందించారు. కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కరస్పాండెంట్ యాద రామకృష్ణ బంగారు పతకం సాధించిన విద్యార్థిని జే.సంగీతను ప్రత్యేకంగా అభినందించారు. గతంలో కాకతీయ యూనివర్సిటీ నుండి కూడా రామకృష్ణ విద్యార్థులు బంగారు పథకాలు సాధించారని గుర్తు చేశారు.కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పల్లెర్ల నరేష్ ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్, సిబ్బంది పాల్గొని సంగీత ను అభినందించారు.

## వందేమాతరం గీతాలాపన



**చురకలు విలేకరి, మల్లాపూర్, నవంబర్ 7 :** వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలైన సందర్భంగా కేంద్ర, ప్రభుత్వాదేశాల మేరకు శుక్రవారం వందేమాతర గీతాలాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లాపూర్ మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో ఉదయం 10 గంటలకు వందేమాతరం గీతాలాపన చేపట్టారు.ఆయా కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ క్రీడాకారునికి ప్రోత్సాహకం అందజేత



**చురకలు విలేకరి,మల్లాపూర్,నవంబర్ 7 :** మండల కేంద్రానికి చెందిన సాత్విక్ ఇటీవల రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికవగా గౌడసంఘ అధ్యక్షుడు ముద్దం శరత్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రోత్సాహకాన్ని సంఘ సభ్యులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఆ క్రీడాకారునికి ట్రాక్ సూట్‌తో పాటు ప్రాక్టీస్ చేసుకోవడానికి నెట్టును ఇవ్వగా మహ్మద్ రఫీ షూలను ఇచ్చారు.కాగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి మండలానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ఉపాధ్యక్షుడు బండి స్వామిగౌడ్, సత్యనారాయణ గౌడ్,లింగాస్వామి గౌడ్,రాజేందర్ గౌడ్,రమేశ్ గౌడ్, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.

## వందేమాతరం గీతాలాపన



**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 7 :** వందేమాతర గేయానికి 150 ఏళ్ల పూర్తయిన సందర్భంగా వివిధ కార్యక్రమాల్లో, వివిధ పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం సామూహిక వందేమాతరం గేయాలపన చేస్తూ జాతీయ జెండాకు సెల్యూట్ చేసారు. పలువురు మాట్లాడుతూ బంకిమ్ చంద్ర ఛటర్జీ 1875, నవంబరు 7న వందేమాతరం రాశారన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతర గీతం ఉద్యమకారులకు మనోబలాన్ని ఇచ్చింది.సామాన్యులనూ సమరయోధులుగా మార్చిందని అన్నారు.ఈ వందేమాతర గీతాన్ని మొదట రవీంద్రనాథ్ ఠాగూర్ పాడారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి, విశ్వ హిందూ పరిషత్, ఎమ్మార్పీఎస్, దళిత సంఘాలు, వివిధ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చురకలు విలేకరి, ధర్మపురి,నవంబర్ 7 :** ధర్మపురి వ్యవసాయ మార్కెట్ యార్డు లో శుక్రవారం వరి ధాన్యం, మొక్క జొన్నల కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య లక్ష్మణ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థమే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని,రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎరుకొండ శ్రీనివాస్, మార్కెట్ సెక్రటరీ శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంగ నర్సింహులు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంఘనబట్ల దినేష్ ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చిపిరిశెట్టి రాజేష్ నాయకులు ఓజ్జల లక్ష్మణ్ అప్పం తిరుపతి అయ్యోరి మహేష్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ భాస్కరరావు రైతులు పాల్గొన్నారు.

# మహిళలను వేధిస్తే షీ టీంకు సమాచారం ఇవ్వాలి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 7 :** మహిళలను ఎవరైనా వేధిస్తే వెంటనే షీ టీంకు సమాచారం ఇవ్వాలని ఇన్చార్జి స్నేహలత అన్నారు. శుక్రవారం రామగుండం సి.పి ఆదేశాల ఎల్కలపల్లి ఎఫ్సీఐ లోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్,ఎవరైనా చెడు గా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలాని, మరియు వాటి నుంచి ఎలా బయటపడటం పై



అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్ మరియు ,హెడ్ మాస్టర్ విమల మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అదో ప్రమాదాల మలుపు

**-తరచుగా ప్రమాదాలు -**

**స్పందించని అధికారులు**

**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**వరంగల్ - కరీంనగర్ రహదారిపై హుజురాబాద్ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మూలమలుపు ప్రమాదాల కేంద్రమైంది.ఇక్కడ తరచుగా ప్రమాదా లు జరుగుతుంటాయి. ముఖ్యంగా కరీంనగర్ నుండి వచ్చే వాహనాలు వేగంగా వస్తుంటాయి. ఐతే..వేగంగా వచ్చిన వాహనాలు ఒక్కసారిగా ఈ మలుపు వద్ద తిప్పాల్సి ఉంటుంది.ఈ మలుపు తీవ్రమైనదని తెలియని భారీ వాహనాల చోదకులు వేగంగా వచ్చి ప్రమాదాలకు గురవు తున్నారు.ఇప్పటికి పదుల సంఖ్యలో ఇక్కడ భారీ వాహనాల ప్రమాదాలు జరిగాయి.చాలా మంది ఈ ప్రమాదాల్లో ఖతగాత్రుల య్యాడు.చాలాసార్లు జూనియర్ కళాశాల గోడ కూలి పోయింది.ఏకంగా ఓ భారీ వాహనం జూనియర్ కళాశాల కార్యాలయంలోకి వెళ్ళింది కూడా.. అయితే.ఇక్కడ తరచుగా ప్రమాదాలు జరుగుతున్నా విషయాన్ని రోడ్లు భవనా లు శాఖా అధికారులు చూస్తూ.. కాలక్షేపం చేస్తున్నారే తప్ప నివారణో పాయాలు ఆలోచించడం లేదు. ఎన్ని ప్రమాదాలు జరిగితే.. మాకేంటి..?మా వేతనాలు మాకు వస్తున్నాయి కదా? అదేదో మున్సిపాలిటీ చూసుకుంటుంది కదా? మాకెందుకు గొడవ?అన్నట్టుగా ఆర్అండ్బి అధికారుల ప్రవర్తన ఉంది. తరచుగా ప్రమాదాలు జరుగుతున్నా కరీంనగర్ మార్గంలో ప్రమాదాలు నివారించేందుకు కనీసం స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలన్న ఆలోచన కూడా అధికారులకు ఎందుకు రావడం లేదు? అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది.ఆర్ అండ్ బి అధికారుల వైఖరి చూసిన జనాలు నవ్వుకునే పరిస్థితి దాపురించింది.తాజాగా శుక్రవారం ఓ లారీ ఇదే స్పాట్లో వేరుశనగ లోడ్ తో కరీంనగర్ నుండి వరంగల్ వెళ్తూ బోల్తా పడింది. డ్రైవర్కు తీవ్రగాయాలు కాగా చికిత్స నిమితం వరంగల్ లోని ఎంజిఎం కు తరలించారు.ఏదైనా పెద్ద బస్సు లేదా ప్రయాణీకుల వాహనాలకు ప్రమాదం జరిగి ప్రయాణీకుల ప్రాణాలు పోతే ఆర్ అండ్ బి అధికారులే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

# సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-గంజాయికి దూరంగా ఉండాలి**

**-ఎస్ ఐ రాహుల్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 07 :** సైబర్ మోస గాళ్ళు చెప్పే మాయ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దనీ ఎల్లారెడ్డిపేట ఎస్ ఐ రాహుల్ రెడ్డి తెలిపారు. ఎల్లారెడ్డి పేట మండలం సింగారం గ్రామంలో ప్రజల కు పలు అంశాలపై ఎస్ ఐ అవగాహన కల్పించారు.గ్రామాలలో యువత గంజాయి సేవనంకు దూరంగా ఉండాలని,గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. గ్రామాలలో సి సి కెమెరాలు పని చేసేలా చూసుకోవాలని,సిసి కెమెరాల మూలంగా నేరగాళ్లకు పట్టుకొనే అవకాశం ఉంటుందని,నేరాలు జరుగ కుండా ఉండే అవకాశం ఉంటుందని సి సి కెమెరాలు వినియోగంలో ఉండేలా చూడాలని ఎస్ ఐ సూచించారు. ఎవరయినా తమ ఫోన్ పోగొట్టుకున్నట్లయితే ఈసిఐఆర్ఆప్ ద్వారా పోర్టల్లో ఫోన్కు సంబంధించి ఐఎంఈ ఐ నెంబర్ ద్వారా ఫోన్ ఎక్కడ,ఎవరి వద్ద ఉంది అన్నది తెలుసుకొనే వీలుంటుందని తద్వారా పోయిన ఫోన్ను గుర్తించ వచ్చని తెలిపారు.గ్రామాలలో అనుమానస్పదంగా తిరిగే వ్యక్తులపట్ల,అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ ఐ రాహుల్ రెడ్డి తెలిపారు.ప్రజలు పోలీసులకు సహకరించాలని తమ సహకారంతో నే గ్రామాలలోనేరాలను అరికట్టవచ్చని,శాంతి భద్రతలు కాపాడే వెళ్తుందని ఎస్ ఐ తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్

**-శుభాకాంక్షలు తెలిపి అభినందించిన సీఎం**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 7 :** ఇటీవల కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ గా ఎన్నికైన కర్ర రాజశేఖర్ జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి



పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కర్ర రాజశేఖర్ కి శుభాకాంక్షలు తెలిపి అభినందించగా, కర్ర రాజశేఖర్ గారు బ్యాంకు అభివృద్ధి కార్యాచరణ తదితర అంశాలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా , వినియోగదారులకు, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని వారి విశ్వాసం మేరకు పని చేయాలని, బ్యాంకు అభివృద్ధికి ప్రభుత్వం పక్షాన పూర్తిగా సహకరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు అని తెలిపినారు.

## పోలీసు కమీషనరేట్లో 'వందేమాతరం'

# 150వ వార్షికోత్సవం నిర్వహణ




**చురకలు విలేఖరి,కరీంనగర్, టౌన్, నవంబర్,07 :** భారత జాతీయ గేయం అయిన "వందేమాతరం" గీతాన్ని మహాకవి బంకించంద్ర ఛటర్జీ రచించి నేటితో (నవంబర్ 7, 2025 నాటికి) 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా,కరీంనగర్ పోలీసు కమీషనరేట్ కేంద్రంలో ఈ దినోత్స వాన్ని నిర్వహించారు. కమీషనరేట్ కాన్ఫరెన్స్ హాలునందు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీసు కమీషనర్ గౌష్ ఆలం పాల్గొని, వందేమాతర గేయాన్ని ఇతర అధికారులు, సిబ్బందితో కలిసి సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా పోలీసు కమీషనర్ మాట్లాడుతూ, వందేమాతర గీతం స్వాతంత్ర్య సంగ్రామంలో కోట్లాది మంది భారతీయులకు స్ఫూర్తినిచ్చిందని, ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించే గొప్ప శక్తి ఈ గీతంలో ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీంరావు, ఆర్ ఐ కిరణ్ కుమార్ లతో పాటు కమీషనరేట్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ గేయాన్ని ఆలపించారు.

## ట్రాన్స్కో అసిస్టెంట్ సెక్రటరీగా విశ్వనాథ్ దుర్గం నియామకం



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ నవంబర్ 7 :** తెలంగాణ రాష్ట్రంలోని విద్యుత్ కార్మికుల సమస్యలపై పోరాడుతూ వారికి అండగా నిలుస్తున్న తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 ట్రాన్స్కో కంపెనీ బాడీకి నూతన అసిస్టెంట్ సెక్రటరీగా విశ్వనాథ్ దుర్గం ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి.వెంకటేశ్వర్లు, జి.సాయిబాబా ప్రకటించారు.ఈ మేరకు శుక్రవారం నియామక ఉత్తర్వులను జారీ చేశారు.తనపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి.వెంకటేశ్వర్లు, జి.సాయిబాబా లకు,తన నియమకానికి సహకరించిన ట్రాన్స్కో యూనియన్ ప్రెసిడెంట్ ఎం.తులసీరామ్,వర్కింగ్ ప్రెసిడెంట్ సి.నాగరాజు,అనుబంధ కార్యదర్శి కె.రామచంద్రం,సెక్రటరీ ఎన్.బాలకృష్ణ లకు విశ్వనాథ్ దుర్గం కృతజ్ఞతలు తెలిపారు.తనపై ఉంచిన నమ్మకానికి అనుగుణంగా పదవీ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ యూనియన్కు,సంస్థకు మంచి పేరు తీసుకొస్తానని హామీ ఇచ్చారు.సంస్థ అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం మరియు యూనియన్ బలోపేతం కోసం కృషి చేస్తానని,ముఖ్యంగా ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ఈబీ రూల్స్ మరియు కన్వర్షన్పై పోరాటం చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## రిటైర్డ్ డిఎస్పి మృతి..

**-వారి పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎస్సై**



**చురకలు విలేఖరి వీణవంక నవంబర్ 07 :** వీణవంక మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ డిఎస్పి గడ్డం రామస్వామి అనారోగ్య కారణాలతో శుక్రవారం మృతి చెందారు.విషయము తెలిసిన వీణవంక పోలీస్ స్టేషన్ ఎస్సై ఆవుల తిరుపతి డీఎస్పీ రామస్వామి స్వగృహంకు వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను మృతుకి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.వారి కుటుంబ సభ్యులకి సంతాపం తెలిపారు.